నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
సోమవారం 13 ఫిబ్రవరి 2023

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



తెలంగాణ -బాలానగర్

మండల కేంద్రంలోని ఆదివారం పాఠశాలలో 1998-99 విద్యాసంవత్సరంలో పదోతరగతి చదివిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఆనాటి స్మృతులను నెమరు వేసుకున్నారు.. ఒకరికి ఒకరు తమ అనుభవాలను పంచుకున్నారు. విద్యార్థుల ప్రేమకు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. అనంతరం గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమానికి అందరూ ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు హాజరై విజయవంతం చేసినందుకు విద్యార్థుల ందరూ హర్ష వ్యక్తం చేశారు.

బండ ప్రకాష్‌ను అభినందించిన మంత్రి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన బండ ప్రకాష్‌ను రాష్ట్ర ఎక్సైజ్ క్రీడలు సాంస్కృతిక సమాచార శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అభినందించారు. ఆదివారం సహచర మంత్రులతో కలిసి ఆయనకు పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

అసంతృప్తి



- ప్రజల విశ్వాసం కోల్పోతున్న పాలకులు
- మూడు నియోజకవర్గాల్లో అధికార పార్టీకి వ్యతిరేక పవనాలు
- నాగర్‌కర్నూల్‌లోనే సానుకూలం
- నాయకులను మారిస్తే కాంగ్రెస్ గెలుపు సునాయాసం

నవ తెలంగాణ -మహబూబ్నగర్ ప్రాంతీయ ప్రతినిధి

అనేక సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నామని పాలకులు చెబుతున్నా ప్రజలు మాత్రం అసంతృప్తితోనే ఉన్నారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో తప్ప కొల్లాపూర్, అచ్చంపేట, కల్వకుర్తి నియోజకవర్గాల్లో అధికారపార్టీకి వ్యతిరేకత వ్యక్తమవుతుంది. నాగర్‌కర్నూల్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా సరైన నాయకుడు వస్తేగెలిచే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయి. అధికార పార్టీకి చెందిన నాయకులు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టామని చెబుతున్న స్థానిక ఎమ్మెల్యేల వ్యవహరిస్తున్న తీరు ప్రజలకు నచ్చడం లేదు. వీరి ప్రజా వ్యతిరేక విధానాలపై జిల్లా ప్రజలు గుర్రుగా ఉన్నారు.

నాగర్‌కర్నూల్ జిల్లా నియోజకవర్గంలో రెండు పర్యాయాలు మర్రి జనార్దన్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలుస్తూ వస్తున్నారు. ప్రజలకు కొంత సానుకూలత ఉంది. ప్రజాసంక్షేమ పథకాలతో పాటు వ్యక్తిగత కార్యక్రమాలతో ఎమ్మెల్యేకు సానుకూలత వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. సామూహిక వివాహాలు ట్యాంక్బండ్ నిర్మాణం పట్టణ సుందరీ కరణ వంటి కార్యక్రమాలు ఇతడికి కలిసొచ్చే అంశాలు. ప్రతికూలత లేకపోలేదు. ఉన్నత వర్గాలకే అండదండలు ఉంటాయన్న విమర్శలు ఉన్నాయి. సమీప నాయకులు కార్యకర్తలు సైతం మర్రి జనార్దన్ రెడ్డిపై అసహనంగా ఉన్నారు. దీటైన నాయకులు కాంగ్రెస్ నుంచి వస్తే టీఆర్ఎస్‌కు గట్టిపోటీ ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. కాంగ్రెస్ నుంచి మాజీ మంత్రి నాగం జనార్దన్‌రెడ్డి పోటీపడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇతడికి వ్యక్తిగతఓట్లతో పాటు కాంగ్రెస్ బలం ఉంది. అయితే వయస్సు సహకరించడం లేదనే వాదనలు వినిపిస్తు న్నాయి. అనుభవంలో చూస్తే మరి జనార్దన్‌రెడ్డి కంటే నాగంకు అపూర్వ అనుభవం ఉంది. స్థానికంగా లేకపోవ డంతో కాంగ్రెస్ బలహీనంగా ఉందనే విమర్శలు వస్తున్నా యి. ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి కుమారుడు రాజే ష్‌రెడ్డి నాగంతో కలిస్తే కాంగ్రెస్ సునాయాసంగా గెలిచే అవకాశాలు న్నాయని ప్రజల అభిప్రాయం వ్యక్తం చేస్తు న్నారు. ఇరువురి మధ్యచర్చలు జరుగుతున్నాయని త్వరలో ఒక అవగాహనకు వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలు స్తోంది. అదే జరిగితే స్థానిక ఎమ్మెల్యేకు గట్టిపోటీ ఇచ్చే అవ కాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఇక్కడి నుంచి బీజేపీ పోటీ చేసినా ప్రభావం అంత చూపించకపోవచ్చు. బీజేపీ అధికంగా ఓట్లు వస్తే కాంగ్రెస్ లాభపడే అవకాశాలు ఉన్నాయి.

కొల్లాపూర్ నియోజక వర్గం నుంచి ఎమ్మెల్యేగా బీరం హర్షవర్ధన్‌రెడ్డి ఉన్నారు. కాంగ్రెస్ నుంచి గెలిచి విజయం సాధించగానే టీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఇతడిపై చాలా అభియోగాలు ఉన్నాయి. కాంగ్రెస్ నుంచి టీఆర్ఎస్‌లోకి వచ్చినప్పటికీ సొంత కాంగ్రెస్ క్యాడర్ అతడి వెంబడి టీఆర్ఎస్‌లోకి వెళ్లలేదు. టీఆర్ఎస్‌లో ఉన్నోళ్లు జూపల్లికి అనుకూలంగా ఉన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ కంటే టీఆర్ఎస్కే బలహీన పరిస్థితులు ఉన్నాయి. బీరం హర్షవర్ధన్ రెడ్డి మునుగోడు ఎన్నికల సందర్భంగా వంద కోట్లు తీసుకున్నారని అభియోగాలు ఉన్నాయి. కాంగ్రెస్ నుంచి యువ నాయకుడు రంగినేని అభిలాషరావును కాకుండా జగదీశ్వరరావుకు అవకాశం ఇస్తే టీఆర్ఎస్ లాభపడే అవకాశాలు ఉన్నాయి. ముఖ్యం గా మాజీ మంత్రిజూపల్లి కృష్ణారావు పోటీపడే అవకాశాలు ఉన్నాయి. ఇతను టీఆర్ఎస్ లేదా కాంగ్రెస్, బీజేపీ నుంచి పోటీ చేస్తారనే ఊహాగానాలు వస్తున్నాయి. రాజకీయ పార్టీలు టికెట్ ఇవ్వకపోయినా స్వతంత్రంగానైనా బరిలో ఉంటారు. గతంలో ఫార్వర్డ్‌బ్లాక్ నుంచి సింహం గుర్తుతో కౌన్సిలర్లు జెడ్పీటీసీలను పోటీ చేయించి గెలిపించుకున్నారు. ఇప్పుడు అదే పార్టీ నుంచి పోటీచేసినా గెలిచి తీరుతామని ధీమా వ్యక్తం చేస్తున్నారు. గతంలో 13 వేల ఓట్లకు పైచిలుకు సాధించిన బీజేపీ సైతం ఈసారి గెలు పోటములలో తీవ్రప్రభావాన్ని చూపే అవకాశాలు ఉన్నాయి.

అచ్చంపేట నుంచి ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ప్రాతినిథ్యం వహిస్తున్నారు. ఇతడిపై వ్యక్తిగతంగా ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు. మాట్లాడే తీరు వ్యవహరించే విధానం సరిగ్గా లేదనే విమర్శలు ఉన్నాయి. ఇక్కడి నుంచి ఎంపీపీ రాములు కుమారుడు భరత్ ప్రసాద్ టీఆర్ఎస్ నుంచి పోటీ పడుతున్నారు. జెడ్పీచైర్‌పర్సన్‌గా స్థానిక ఎమ్మెల్యే సహకరించలేదన్న కోపం ఆయనలో ఉంది. రెండు సార్లు అవకాశం రాకుండా చేశాడనే గుర్రుతో ఉన్నారు. ఈసారి ఎలాగైనా సరే అచ్చంపేట నియోజకవర్గ బరిలో ఉండాలనే పట్టుదలతో ఉన్నారు. సొంత సామాజిక వర్గాన్ని దూరం పెడుతూ వస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. ఇక్కడి నుంచి కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ మరోసారి తలపడనున్నారు. ఇతడికి నియోజకవర్గంలో మంచి పట్టు ఉంది. ఇతడి భార్య అమ్రాబాద్ జెడ్పీటీసీగా ఉన్నారు. జోడో యాత్ర సందర్భంగా అపూర్వ స్పందన వస్తోంది. వచ్చే ఎన్నికల్లో టీఆర్ఎస్, కాంగ్రెస్ నువ్వా నేనా అనే స్థాయిలో పోటీ ఉంటుంది. ఇక్కడి నుంచి సతీష్ మాదిగ బీజేపీ నుంచి పోటీ పడుతున్నారు. ప్రభావం అంత చూపకపో యినప్పటికీ గెలుపోటములను నిర్ధారిస్తాడు.

కల్వకుర్తి నుంచి జైపాల్‌యాదవ్ ఎమ్మెల్యేగా ఉన్నారు. ఆయనకు నియోజకవర్గంలో ఎక్కడ చూసినా వ్యతిరేకత ఉంది. సంక్షేమపథకాల అమలుసైతం సరిగ్గా లేవనే విమర్శలు ఉన్నాయి. పార్టీ బలం తప్ప వ్యక్తిగతంగా ఆయన ఎటువంటి అభివృద్ధి చేయలేదు. ఈసారి జైపాల్ యాదవ్ పోటీలో ఉంటే ప్రత్యర్థి ఎన్నికల్లో సునాయాసంగా గెలు స్తాడు. ఇక్కడినుంచి జెడ్పీ వైస్ చైర్పర్సన్ బాలాజీ సింగ్ ఠాగూర్, ఎమ్మెల్సీ కసిరెడ్డినారాయణరెడ్డి, గోలి శ్రీనివాస్‌రెడ్డి టీఆర్ఎస్ నుంచి పోటీ పడుతున్నారు. ముఖ్యంగా తలకొం డపల్లి జెడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ సైతం టీఆర్ఎస్ నుంచి పోటీపడే అవకాశాలు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ నుంచి ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి వంశీచంద్రెడ్డి గతంలో పోటీచేసి ఓడిపోయారు. ఈసారి అతనే బరిలో ఉంటాడనే చర్చసాగుతుంది. ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఓడిపోయిన తర్వాత ఈ నియోజకవర్గ ప్రజలను ఆయన ఏనాడు పట్టించుకోలేదు. దీంతో ఇక్కడ ఆయనకు ప్రజా పునాది లేకుండా పోయింది. కాంగ్రెస్ నుంచి ఐక్యత ఫౌండేషన్ రాఘవేందర్ రెడ్డి బరిలో ఉంటారని చర్చ జరుగుతుంది. ఇప్పటికే అతను ఐక్యత ఫౌండేషన్ పేరుతో వివిధ సంక్షేమ పథకాలను చేపట్టారు. విద్యా వైద్యం తాగునీరు సీసీ రోడ్లు డ్రైనేజీలు రంగాలకు తోచినంత సహాయం అందిస్తున్నారు. కాంగ్రెస్ నుంచి సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి బరిలో ఉంటే గెలుపు సునాయాసమని చెప్ప వచ్చు. ఇక్కడి నుంచి బీజేపీ సైతం గట్టిపోటీ ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నా యి. ఇదివరకు ఐదుసార్లు పోటీచేసి ఓడిపోయిన ఆచారికి ప్రజల ఆదరణ ఉంది.

ఇక్కడ త్రిముక పోటీ కనిపిస్తుంది..

నాగర్‌కర్నూల్ జిల్లాలో రాజకీయ పార్టీలకు ముందుచూపు కొరవడింది. ఎన్నికలు తరుముకొస్తున్న తరుణంలో ఇప్పటికీ నాయకులను నిర్ణయించుకోలేని దయనీయ స్థితిలో కాంగ్రెస్ ఉంది. అధికార పార్టీపై ఉన్న వ్యతిరేకతను ఓట్ బ్యాంకుగా మార్చుకోవడంలో కాంగ్రెస్ పార్టీ వెనుకబడి ఉంది. బాధ్యతలు అప్పగించి నియోజకవర్గం లో తిరిగితే విజయ అవకాశాలు ఉన్నాయి. బీఆర్ఎస్ పార్టీలోను ఇదే పరిస్థితి నెలకొంది. ప్రజలపై వ్యతిరేకత ఉన్న నాయకులను తొలగించి వారిస్థానంలో ఇతరులను పెడితే ఇక్కడ టీఆర్ఎస్‌కు తిరిగు ఉండదు. ముఖ్యంగా బీజేపీ ఓట్ బ్యాంకు పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. కల్వకుర్తిలో బీజేపీ గెలిచినా ఆశ్చర్యం లేదు. మిగతా మూడు స్థానాల్లో గెలుపోట ములను నిర్ణయిస్తారు. వామపక్ష పార్టీల నాయకులు కార్యకర్తలు లౌకిక ప్రజా స్వామ్యాన్ని కాపాడడానికి ముందుకు వస్తున్నారు. బీఎస్పీ జనసేన జన సమితి పార్టీలు ఉనికి కోసం పాకులాడుతున్నాయి.

ఇంటర్నేషనల్ కరాటే టోర్నీలో డ్రాగన్ షోటోకాన్‌కు పతకాలు



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

విశాఖపట్నంలో ఆదివారం ముగిసిన మొదటి ఓపెన్ ఇంటర్నేషనల్ కరాటే చాంపియన్ షిప్ (సీఎంకప్)లో డ్రాగన్ షోటోకాన్ కరాటే డూ ఇండియా మహబూబ్ నగర్ విద్యార్థులు ప్రతిభచాటి పతకాలు సాధించినట్లు మాస్టర్ ఎస్ కే. మోసీన్ తెలిపారు. ఈ పోటీల్లో కుమితే విభాగంలో విద్యార్థులు ఒక బంగారు, ఒక రజతం, రెండు కాంస్య పతకాలు సాధించినట్లు తెలిపారు. అండర్-12 విభాగం ఆర్.సాయినాథ్‌రెడ్డి కుమితేలో శ్రీలంక, బంగ్లాదేశ్, సౌది అరేబియా క్రీడాకారులపై గెలుపొంది బంగారు పతకాన్ని సాధించినట్లు తెలిపారు. అండర్-10 విభాగం కుమితేలో కె.మహీధర్ రజత పతకం, అండర్ -9 విభాగం కుమితేలో మనోవికాస్ కాంస్య పతకం, అండర్-12 విభాగంలో సింధూర కుమితేలో కాంస్య పతకం సాధించినట్లు తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థులను డ్రాగన్ షోటోకాన్ కరాటే డూ ఇండియా ఫౌండర్ సాలం బిన్ ఉమర్, చీఫ్ ఎగ్జామినర్ ఆమ్రేష్, ఉపాధ్యక్షుడు అంజన్ ప్రసాద్, మహబూబ్నగర్ అర్బన్ అధ్యక్షుడు ఎస్ కే.మోసీన్, మాస్టర్లు ఫహీం. ఆర్బాత్, సలీం తదితరులు అభినం దించారు.

వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ మహాసభలకు కడియాల మోహన్ ఎంపిక

నవతెలంగాణ- మహబూబ్నగర్ ప్రాంతీయ ప్రతినిధి



అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ పదో మహాసభలు బెంగల్ రాష్ట్రంలోని హౌర పట్టణంలో జరుగుతున్న ఈ మహాసభలకు ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్ ప్రతినిధిగా ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారంకోసం మహాసభల్లో వివిధ సమస్యలపై నిర్ణయించనున్నట్లు తెలిపారు. ఈనెల 18న భారీబహిరంగ సభ ఉంటుందన్నారు. ఇప్పటికే దేశంలోని అన్ని రాష్ట్రాల్లో మహాసభలు పూర్తిచేసుకుని జాతీయ మహాసభలతో అన్నిరాష్ట్రాల నుంచి వెయ్యిమంది ప్రతినిధులు హాజరవుతున్నట్లు తెలిపారు. మహాసభలకు జాతీయ అధ్యక్ష కార్యదర్శులు కామ్రేడ్ విజయ రాఘవన్, కామ్రేడ్ బి వెంకట్ హాజర వుతున్నట్లు తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి పథకానికి ఈ బడ్జెట్లో 40శాతం నిధులు కోతపెట్టి కూలీలను పనులకు దూరం చేసేవిధంగా ప్రభుత్వం ఇప్పటికే కొన్ని రాష్ట్రాల్లో ఉపాధి హామీపనిని పూర్తిగా నిలిపివేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వంపై పోరాటాలు చేయడంకోసం కార్యచరణ రూపొందిస్తామని తెలిపారు

ఫైనాన్షియల్ పై ప్రజల్లో అవగాహన



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

ప్రజలలో ఫైనాన్స్ విధానంపై అవగాహన కల్పించానే ఉద్దేశంతో వివిధ కార్యక్రమాలు చేపట్టామని జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ కాల్వ భాస్కర్ అన్నారు. ఆదివారం ఆర్బిఐ ఫైనాన్షియల్ లిటరసీ వీక్- 2023ను పురస్కరించుకొని ఆదివారం ఉదయం జిల్లా పరిషత్ మైదానం నుంచి అశోక థియేటర్ చౌరస్తా, క్లాక్ టవర్ చౌరస్త, ఓల్డ్ బస్టాండ్, తెలంగాణ చౌరస్తా మీదుగా తిరిగి జెడ్పీ గ్రౌండ్ వరకు 2 కే వాక్ నిర్వహించినట్లు ఆయన తెలిపారు. గుడ్ ఫైనాన్షియల్ ఈయర్ యువర్ సేవియర్ "అన్న థీమ్‌తో ఈ రన్‌ను నిర్వహించినట్లు ఆయన వెల్లడించారు. ప్రజల్లో ఫైనాన్షియల్ లటరసీ అవగాహన కల్పించేందుకు ఈ వాక్ ను చేపట్టినట్లు చెప్పారు. పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, యువజన సర్వీసులు, వైద్య ఆరోగ్య, పౌరసంబంధాలు, పాఠశాల, కళాశాల, బ్యాంకర్స్ అధికారుల సమన్వయంతో ఈ వాక్ ను నిర్వహించినట్లు చెప్పారు. జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి సుధాకర్, ఫైనాన్షియల్ లిటరి స్టాఫ్, ఫైనాన్షియల్ లిటరసీ కౌన్సిలర్ బాబురావు ఈ వాక్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాక్ లో వారందరికీ అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరాన్ని పురస్కరించుకొని రాగి ఇడ్లీ, మిల్లెట్ వడ ,రాగి జావను పంపిణీ చేశారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ- వంగూరు

మండలంలోని ఆదివారం రంగాపూర్ గ్రామానికి చెందిన ఆలే పవన్ ఫొటోగ్రాఫర్ యాక్సిడెంట్‌లో మృతి చెందడం చాలా బాధాకరమని, ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు అన్నారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ మధ్యకాలంలో యువతా యాక్సిడెంట్‌లో చాలామంది చనిపోతున్నారని, ఎక్కడ కూడా ఇలాంటి పొరపాటులు జరగకుండా తగుజాగ్రత్తలు పాటించి ప్రతి ఒక్కరూ ముందుకు నడవాలని వారు సూచించారు. వీరితోపాటు గ్రామపెద్దలు టీఆర్ఎస్ శ్రేణులు తదితరులు ఉన్నారు.

నేడు విద్యుత్ కార్యాలయం ఎదుట ధర్నా

నారాయణపేట టౌన్: రైతులకు 24 గంటల పాటు విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ నేడు జిల్లా కేంద్రంలోని విద్యుత్ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నట్లు పేట డిసిసి అధ్యక్షులు వాకిటి శ్రీహరి ఆదివా రం ఒక ప్రకటనలో తెలిపారు. నేటి ఉదయం 11 గంటలకు ధర్నా కార్యక్రమం ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ ధర్నా నిరసనకి రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక మొత్తంలో తరలిరావాలని ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

విద్యుత్ కార్యాలయ ముట్టడిని విజయవంతం చేయాలి: వాకిటి శ్రీహరి

నర్వ: నేడు ఏఐసీసీ, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి పిలుపు మేరకు ప్రతి జిల్లా కేంద్రంలోని విద్యుత్ కార్యాలయాల ముట్టడి కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వాకిటి శ్రీహరి సూచించా రు. ప్రభుత్వం వ్యవసాయానికి నిరంతరం విద్యుత్ సరఫరా చేయక రైతుల ను ఇబ్బందులు పెడుతున్నందున నిరసనగా మాజీ డీసీసీ అధ్యక్షుడు కుం భం శివకుమార్‌రెడ్డితో కలిసి జిల్లా విద్యుత్ కార్యాలయం ముట్టడిస్తూ, నిర సన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. కాబట్టి కాంగ్రెస్ పార్టీ అన్ని బ్లాక్, మండలాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, రైతులు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు,పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

ఏఐపీఎస్‌వో రాష్ట్ర కమిటీలోకి ఆరుగురికి చోటు

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

ఏఐపీఎస్‌వో రాష్ట్ర కమిటీలోకి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ఆరుగురికి స్థానం దక్కడం హర్షణీయమని జిల్లా కార్యదర్శి యాదగిరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ వనస్థలిపురంలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్‌హాల్లో శనివారం జరిగిన అఖిలభారత శాంతి సంఘీభావ సంఘం రాష్ట్ర మూడోమహాసభ జరిగిందన్నారు. ఏఐపీఎస్‌వో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఒబెదుల్లా కొత్వాల్ కార్యదర్శిగా ఎస్ఎం ఖలీల్, ఉపాధ్యక్షుడిగా జూపల్లి భాస్కరరావు, రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యుడిగా కే లక్ష్మణ్‌గౌడ్, పద్మ, వి.కురుమూర్తి ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారని తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లానుంచి రాష్ట్ర మహాసభలకు సుమారు 23మంది ప్రతినిధులుగా హాజరైనట్లు తెలిపారు. భూకంప బాధితులకు సహాయక చర్యలు చేపట్టాలని వారు కోరారు. టర్కియా, సిరియా దేశాలలో అతిపెద్ద భూకంపం సంభవించి వేలాదిమంది మృతిచెందారని, బాధితులకు మందులు, దుప్పట్లు తదితర వస్తువులను సమీకరించి వారికి సహాయం చేయాలని ఏఐపీఎస్‌వో రాష్ట్ర మహాసభలో తీర్మానం చేసినట్లు తెలిపారు. రాష్ట్ర మహాసభల నిర్ణయాన్ని మహబూబ్‌నగర్ జిల్లాలో సోమ, మంగళ వారాల్లో మందులు, దుప్పట్లు సమీకరించడానికి జిల్లా కమిటీ సభ్యులు, జిల్లా నాయకత్వం పూనుకుంటుందని తెలిపారు. వ్యాపారస్తులు, ఉద్యోగులు, ప్రజానికం అధిక మొత్తంలో విరాళాలు ఇచ్చి చేయూత ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఆర్థిక సహాయం అందజేత



నవ తెలంగాణ- రాజాపూర్

మండలంలోని ముదిరెడ్డిపల్లిగ్రామంలో ఆదివారం చొక్కంపేట సుకుమార్ కూతురు మానస పెళ్లికి రూ. పదివేలు యువసేన సభ్యుల ద్వారా ఆర్థిక సహాయన్ని అందించిన పార్టీ యువనేత చించోడ్ అభిమన్యురెడ్డి అందించారు. ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యులు భాదిత కుటుంబ సభ్యలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెంటయ్య, శేఖర్‌గౌడ్, కో -ఆప్షన్ నారాయణగౌడ్, కృష్ణయ్యగౌడ్, చొక్కంపేట ఆంజనేయులు, చొక్కంపేట శ్రీనివాస్, కటికే చంద్రోజీ, చింతల బాలయ్య, పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలి

- టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కె.జంగయ్య

నవతెలంగాణ -మహబూబ్ నగర్



ఈ కుబేర్ లో ఉన్న పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కె.జంగయ్య డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో జిల్లా కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరే షన్ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅ తిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. అవసరానికి దాచుకున్న డబ్బు ఈ కుబేర్‌లో ఉండటంతో ఉపాధ్యాయులు అప్పులపాలవుతున్నారని ఇది ఇలాగే కొనసాగితే ఆందోళనకు పిలుపునిస్తామన్నారు. ప్రభుత్వ విద్యారంగ బలోపేతానికి ఉపాధ్యాయ సమస్యల పరిస్కారం వేగవంతం కావడానికి టీఎస్‌యూటీఎఫ్ అధికారిక అభ్యర్థి పాపన్నగారి మాణిక్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ కోశాధికారి ఎస్.కిష్టయ్య,జిల్లా ఉపా ధ్యక్షుడు పి.ఉమాదేవి, ఆర్ నర్సింహులు, జిల్లా కో-శాధికారి వి.భాస్కర్, రాష్ట్ర కమిటీ సభ్యులు వేణుగోపాల్, సృజన,జిల్లా కార్యదర్శులు మన్యం, అజయ్, హేమంత్ కుమార్, కృష్ణయ్య, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ శివరాజ్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జయంతి,గంట శ్రీనివాసులు,అక్తర్ హుస్సేన్, ఖాదరయ్య, గోపాల్, కిషన్, సాయన్న తదితరులు పాల్గొన్నారు..

కరాటే మార్షల్ ఆర్ట్స్‌తో దేహదారుఢ్యం పెంపు



- రాష్ట్ర ఫుట్ బాల్ సంఘం ఉపాధ్యక్షుడు ఎన్ పీ వెంకటేశ్
- విద్యార్థులకు కరాటే బెల్టు గ్రేడింగ్ పరీక్షలు

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

కరాటే మార్షల్ ఆర్ట్స్‌తో దేహదారుఢ్యం పెంపుతోపాటు మానసికంగా ధృడంగా ఉండవచ్చని రాష్ట్ర ఫుట్ బాల్ సంఘం ఉపాధ్యక్షుడు ఎన్ పీ వెంకటేశ్ అన్నారు. శ్రీహనుమాన్ కరాటే అసోసియేషన్ ఫౌండర్, సీనియర్ మాస్టర్ కె.వెంకటేశ్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని మాడల్ బేసిక్ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులకు కరాటే బెల్టు గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ.. ఆత్మవిశ్వాసం, ఆత్మ రక్షణ కోసం కరాటే మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలన్నారు. పిల్లలు కరాటే నేర్చుకునేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు. శ్రీహనుమాన్ కరాటే అసోసియేషన్ ఫౌండర్ కె.వెంకటేశ్ మాట్లాడుతూ కరాటే బెల్టు గ్రేడింగ్ పరీక్షలో విద్యార్థులు ప్రతిభచాటినట్లు తెలిపారు. 12మంది విద్యార్థులు ఎల్లోబెల్టు, 9మంది వి ద్యార్థులు ఆరెంజ్‌బెల్టులు సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణ, కోటకదిర నర్సింహులు, గోనెల మహేందర్, వెంకటరెడ్డి, రాఘవేందర్, బుచ్చయ్య, పవన్ కుమార్, రాములు, ప్రతాప్, బి.వెంకటేశ్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

తపాలా శాఖ జైత్రయాత్ర సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ -పెద్దకొత్తపల్లి

జీరో నుంచి పది సంవత్సరాలు వయస్సుగల ఆడపిల్లల తల్లిదండ్రులు ఆజాదికా అమృత్ మహోత్సవ సందర్భంగా ఈ నెల 9వ తేదీలో తపాలా కార్యాలయంలో ఇన్సూరెన్స్ సాధారణ పొదుపు ఐపిపిడి రంగాలలో మంచి ఫలితాలు వస్తున్నాయని అందుకోసం తంతి తపాలా శాఖ జైత్రయాత్రను ప్రారం భించిందని ఈ సదవకాశాన్ని ఆడపిల్లల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని వనపర్తి పోస్టల్ డివిజన్ సూపర్డెంట్ వడ్లమూడి వెంకటేశ్వర్లు కోరారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 9,10 తేదీల్లో అజాదీ కా అమ్రిత్ మహొ త్సవ్ అమృత్ పెక్స్ 2023 సందర్భంగా తెలంగాణ రాష్ట్ర శాఖ 28970 ఖాతాలు తెరవాలని లక్ష్యంగా పెట్టుకుంది. రాష్ట్రంలోని 33జిల్లాలలో6208 పోస్ట్ ఆఫీసుల ద్వారా కేవలం రెండురోజుల్లో 34384 ఖాతాలు తెరచి రికార్డ్ సృష్టించారని వన పర్తి పోస్టల్ డివిజన్ సూపరింటెండెంట్ వడ్లమూడి వెంకటేశ్వర్లు తెలిపారు.

నేటి మహాధర్నను జయప్రదం చేయండి

నవతెలంగాణ -తాడూరు

నేడు జిల్లాకేంద్రంలోని జిల్లా కలెక్టర్ ఎదుట నిర్వహించనున్న మహాధర్నకు మండల ప్రజలు తరలి రావాలని బొందల లక్ష్మణ్ కోరారు. మండల కేంద్రంలోని పొలమూరు, గుట్టలపల్లి, అల్లాపూర్ తదితర గ్రామాల్లో ఇండ్లు లేని వారిని కలిసి మహాధర్నకు తరలిరావాలని కోరారు. .

పింఛన్ల కోసం అంబేద్కర్ విగ్రహం ఎదుట ఆందోళన

నవతెలంగాణ -మిడ్జిల్



భర్తలు చనిపోయి ఎన్నో రోజులు గడుస్తున్నా కుటుంబాన్ని పోషించలేక ఎంతోమంది మహిళలు ఇబ్బందులు పడుతున్న అధికారులు వితంతుల పింఛన్లు మంజూరు చేయడం లేదని సర్పంచ్ జంగయ్య ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం మండల పరిధిలోని మున్ననూరు గ్రామానికి చెందిన విద్యార్థులు, వృద్ధులు పింఛన్లు రావడంలేదని అంబేదర్ విగ్రహం ఎదుట వి తంతులు, వృద్ధులు ఆందోళన చేపట్టారు. వారికి మద్దతుగా సర్పంచ్ జంగయ్య పాల్గొని మాట్లాడారు. గ్రామంలో చాలామందికి పింఛన్లు రాక కార్యాలయం చుట్టూ తిరిగిన అధికారులు పింఛన్లు మంజూరు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నతనంలో భర్త చనిపోవడంతో కుటుంబాన్ని కూడా పోషించలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి అర్హులందరికీ పింఛన్లు మంజూరు చేయాలని సర్పంచ్ జంగయ్య డిమాండ్ చేశారు. లేని పక్షంలో అర్హులైన వితంతులను, వృద్ధులను ఏకం చేసి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్హులైన పింఛన్దారులు యాదిరెడ్డి, రంగమ్మ, వెంకటయ్య నరసింహ తదితరులు పాల్గొన్నారు.



సీపీఎం పట్టణ కార్యదర్శిగా డీ కురుమయ్య

వనపర్తి : సీపీఎం పట్టణ నూతన కార్యదర్శిగా డీ కురుమయ్యను ఎన్నుకున్నట్లు సీపీఎం జిల్లా కమిటీ ప్రకటించింది. ఆదివారం సీపీఎం వనపర్తి పట్టణ కమిటీ సమావేశం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో పరమేశ్వరాచారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సీపీఎం జిల్లా కార్యదర్శి ఎం.డీ జబ్బార్, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాల సమస్యను వెంటనే పరిష్కారం చేయాలని రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్మిస్తామని సమావేశంలో తీర్మానించారు. ప్రభుత్వం అందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని, వనపర్తి టౌన్ సర్వే నెంబరు 974 పీర్లగుట్ట, మబ్బుగుట్ట, అప్పాయపల్లి పరిధిలోని సర్వే నెంబర్ 143, 145 సర్వే నెంబర్లలో ఇండ్ల స్థలాలకు 2008లో సీపీఎం పోరాటం ఫలితంగా 685 మందికి పట్టాలు ఇచ్చారని పేర్కొన్నారు. వారికి వెంటనే స్థలాలు చూపి ఐదు లక్షలు ఇంటి నిర్మాణానికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నూతన సీపీఎం పట్టణ కార్యదర్శిగా డీ. కురుమయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన పట్టణ కార్యదర్శి మాట్లాడుతూ రాబోయే కాలంలో ప్రజా ఉద్యమాలను వనపర్తి పట్టణంలో బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. పేదల సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తానని అన్నారు. ఈ సమావేశానికి పట్టణ కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శులు, జి మదన్, గంధం గట్టయ్య ఉమ, బీసన్న, మహేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు

విద్యుత్ కోతలను ఎత్తివేయాలి

వీపనగండ్ల : అప్రకటిత విద్యుత్ కోతలను ఎత్తివేయాలని రైతు సంఘం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం కృష్ణయ్య, ఎండీ మహబూబ్‌పాషాలు ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మండలంలోని ఆయా గ్రామాల్లో బోరుబావులు, ,జూరాల కాలువ, బీమా ప్రాజెక్టుల కింద ఎనిమిదివేల ఎకరాల్లో రైతులు వరిసాగు చేసినట్లు వివరించారు. ప్రభుత్వం రైతులకు 24 గంటల పాటు ఉచిత విద్యుత్ అందిస్తామన్న హామీ నెరవేర్చడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కరెంటు కోతల కారణంగా పంటలు ఎండుముఖం పడుతు న్నాయని వాపోయారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్‌ను అందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడ్తామని హెచ్చరించారు.

గిరిజనుల సమస్యలు పరిష్కరించాలి

- తెలంగాణ గిరిజన రాష్ట్ర అధ్యక్షులు ధర్మనాయక్
- ముగిసిన రెండో జిల్లా మహాసభలు





పానగల్ : గిరిజనుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ధర్మానాయక్, తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు బాల్య నాయక్ డిమాండ్ చేశారు.తెలంగాణ గిరిజన సంఘం వనపర్తి జిల్లా రెండో మహాసభలు ఆదివారం నాటితో విజయవంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ గిరిజన సం ఘం జిల్లా అధ్యక్షుడు మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు గిరి జనుల హక్కులను కాలరాస్తున్నాయని, కేటా యించిన బడ్జె ట్లో గిరిజనులకు ముండి చేయి చూయిం చారని విమర్శిం చారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజను లకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫల యమయ్యాయని అన్నారు.తండాలు గ్రామపంచా యతీ లుగా ఏర్పడి నాలు గు సంవత్సరాలు గడు స్తున్నా రెవెన్యూ గ్రామ పంచా యతీలుగా మార్చడ ంలే దన్నారు. గ్రామ పంచాయతీలకు నిధులు లేక ఎలాంటి అభి వృద్ధికి నోచుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పోడు భూములు సమస్యలను పట్టించుకోవడం లేదని వాపో యారు. సబ్ ప్లాన్ చట్టాన్ని అమలు చేయడం లేదని ఆవే దన వ్యక్తం చేశారు. సమస్యల సాధనకు గిరిజనులు ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. అంతకుముందు కదం తొక్కుతూ..పదం పాడు తూ .. జెండా పట్టుకుని నృత్యాలతో పానగల్ మండలం తెల్ల రాళ్లపల్లిలో జరిగిన సభలకు తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు బాల్య నాయక్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మహాసభ ముందు సర్పంచ్ శాంతాబాయి జెండా విష్క రించి ర్యాలీ నిర్వహిం చారు. ఈ ర్యాలీ డప్పులు, ఆట, పాట, నృ త్యాల ప్రదర్శన చూప రులను ఆకట్టుకున్నది. అనం తరం మహాసభలో గిరి జనులు ఎదుర్కొంటున్న సమస్యలపై పది రకాల తీర్మానాలు చేసినట్లు నాయకులు పేర్కొన్నారు. కార్యాచరణ రూపొందించి దశల వారీగా పోరాటాలు నిర్వహించనున్నట్లు హెచ్చరించారు. కార్యక్రమంలో గిరిజన నాయ కులు, గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



రైతు సంఘం సభ్యత్వ నమోదు



వనపర్తి : వనపర్తి వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించి రైతుల దగ్గర రైతు సంఘం సభ్యత్వాలు చేయించినట్లు రైతు సంఘం వనపర్తి జిల్లా కార్యదర్శి పరమేశ్వర చారి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఐదు నెలలు శ్రమించి పండించిన పల్లికి సరైన గిట్టుబాటు ధర లేక రైతులు అప్పుల పాలయ్యే పరిస్థితి ఉందన్నారు. సీఎం కేసీఆర్ ఎలక్షన్ల ముందు ఇచ్చిన హామీ లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేస్తామని, నేటి వరకు అమలు చేయనందున బ్యాంకుల దగ్గర రైతులు లోన్లు రెన్యూవల్ చేయించుకోక బ్యాంకు వారు లోన్లు ఇవ్వక ప్రైవేటు వారి దగ్గర అధిక వడ్డీలకు రుణాలు తీసుకొని దిక్కుతోచని స్థితిలో రైతులు అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు 24 గంటల కరెంటు అని చెప్పి ఇప్పుడు ఉండే పరిస్థితులలో 12 గంటల కరెంటు కూడా ఇవ్వడం లేదని వాపోయారు. ఇప్పటికైనా ఈ సమస్యలపై వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి స్పందించి తక్షణమే ప్రభుత్వం ప్రకటించినప్పటి నుంచి లక్ష రూపాయలు వడ్డీతో సహా రుణమాఫీ చేయించాలని కోరారు. రైతులకు 24 గంటల నాణ్యమైన కరెంటు ఇవ్వాలని వనపర్తి జిల్లా రైతు సంఘం డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు సోలిపురం చిన్నారెడ్డి, రుక్కన్న, పల్లి కొన్యా నాయక్, ఏదుట్ల కోటయ్య, ఆంజనేయులు, శ్రీనివాసరెడ్డి, రమేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు..

మహాసభలను జయప్రదం చేయండి



వీపనగండ్ల : అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల ఆంజనే యులు కోరారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో హౌరా లో అఖిల భారత వ్యవ సాయ కార్మిక సంఘం పదో జాతీయ మహాస భలను ఈ నెల 15నుంచి 18వరకు నిర్వహి స్తున్నట్లు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి బడ్జెట్లో నిధులు తగ్గిస్తూ కోత విధించినట్లు పేర్కొన్నారు. దీంతో ఉపాధి కూలీలకు పనులు లేక వలసలు వెళ్లే పరిస్థితి దాపురించిందని వాపోయారు. కూలీల కడుపు కొట్టి బడా కాంట్రాక్టర్ల పొట్ట నింపడానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఎద్దేవా చేశారు.కూలీలకు 200 రోజులు పని దినాలు కల్పించాలని డిమా ండ్ చేశారు. రోజు కూలి రూ. 600లు చెల్లించాలని, అర్హులైన పేద లకు డబుల్ బెడ్రూం నిర్మించి ఇవ్వాలన్నారు. గిరిజనులకు పోడు భూములకు పట్టా ఇవ్వాలన్నారు.కూలీలు ఎదుర్కొంటున్న సమస్య లపై జాతీయ మహాసభల్లో చర్చించి భవిష్యత్ ప్రణాళికలు రూపొంది ంచనున్నట్లు వివరించారు.

కోటి సంతకాలు సేకరణ



ధరూర్ : బీఎస్పీ నియోజకవర్గం ఇన్‌చార్జి సీసాల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం భీంపురం గ్రామంలో శుక్రవారం కోటి సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు. గ్రామాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సోదరులను కలుస్తూ ఈ ప్రాంతంలో 90శాతానికి పైగా జనాభా కల్గిన ప్రజలను సంఘటితమై ఏకతాటి పైకి రావాలని కోరారు. 90 శాతానికి పైగా జనాభ కల్గిన ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనా ర్టీలకు రాజ్యాంగంలోని దమాషా ప్రకారం రాజ్యాధికారం వచ్చే వరకు అం దరూ కలసి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగానే కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు.

అత్యాచారానికి పాల్పడిన బాలుడిని శిక్షించాలి

వనపర్తి : పెబ్బేరు మున్సిపాలిటీ కేంద్రంలో ఆరేళ్ల చిన్నారిపై అత్యాచారానికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించి బాలిక కుటుంబానికి న్యాయం చేయాలని సీపీఎం జిల్లా కమిటీ తరపున ఎండీ జబ్బార్ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఇటీవల కాలంలో దేశంలో, రాష్ట్రంలో బాలికలకు రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. బాలికలపై అత్యాచారాలు పాల్పడటానికి గల కారణాలను గుర్తించి సమాజానికి అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. పోర్న్ సైట్‌ను నిషేధించాలని, చిన్నారికి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

గడ్డివాము దగ్ధం.. రూ. 70 వేల నష్టం



ఊట్కూర్ : ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధమై దాదాపు రూ.70 వేల ఆస్తినష్టం వాటిల్లిన సంఘటన మండలంలోని మల్లేపల్లి గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. మల్లేపల్లి గ్రామానికి చెందిన చాపలి కిష్టయ్య ఎద్దుల వ్యాపారం చేసేవాడు పశువుల మేత కోసం రూ.70 వేలతో వరిగడ్డి కొనుగోలు చేసి గ్రామం సమీపంలో తన ఇంటి వెనుక గడ్డిని బడిమీగా వేశాడు. ప్రమాదవశాత్తు గడ్డివాముకు మంటలు వ్యాపించి పక్కనే ఉన్న సొప్ప చిన్న బడిమే కు మంటలు చెలరేగాయి. దీంతో చుట్టుపక్కల వారు గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. దీంతో గ్రామస్తులు మంటలు అదుపు లోకి తీసుకువచ్చే ప్రయత్నం చేసిన ఫలితం లేకుండా పోయింది. దీంతో వెంటనే అగ్నిమాపక దళానికి సమాచారం అందించగా హుటాహుటీనా అగ్నిమాపక వాహనం వచ్చి మంటలను అదుపులోకి తీసుకువచ్చింది. అప్పటికే గడ్డివాము పూర్తిగా దగ్ధమైనట్లు బాధితుడు చాపలి కిష్టయ్య తెలిపారు. బాధితుడు చాపలి కిష్టయ్యను ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

వలస కూలీ కుటుంబానికి చెందిన..

మండ్ల రవికి డాక్టరేట్



వనపర్తి : వలస కూలీ కుటుంబానికి చెందిన మండ్ల రవికి ఉస్మానియా యూనివర్శిటీ నుంచి డాక్టరేట్ పొందారు. వనపర్తి జిల్లా పానగల్ మండలంలోని రేమద్దుల గ్రామానికి చెందిన మండ్ల చిన్న బాలయ్య, రామచంద్రమ్మ దంపతులు వలస కూలీలుగా మారుమూల గ్రామమైన రేమద్దుల నుంచి శ్రీరామ్ సాగర్ కాలువ కట్టడానికి వెళ్లి అటు నుంచి హైదరాబాదులో భవన నిర్మాణ కార్మికులుగా కొన్ని దశాబ్దాల పాటు పనిచేసి జీవనం కొనసాగి స్తున్నారు. వారి కుమారుడైన మండ్ల రవి ప్రైమరీ స్కూల్ నుంచి టెన్త్ క్లాస్ వరకు రేమద్దుల ప్రభుత్వ స్కూల్లో చదివి ఇంటర్, డిగ్రీ వనపర్తిలో ప్రభుత్వ కాలేజీలో, ఉపాధ్యాయ విద్యను పూర్తిచేసి, ఉన్నత విద్య కోసం ఉస్మానియా యూనివర్సిటీకి వచ్చి ఎం.ఎ. ఎకనామిక్స్ పూర్తి చేసిన తర్వాత పీహెచ్డీ అడ్మిషన్ సాధించి తాను చదివిన చదువుకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో ఎన్నో ప్రయాసలకు, ఒడిదు డుకులకు, ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొని తను పరిశోధన చేయడానికి వెనుకాడకుండా వలసలతో చితికిపోయి, పూర్తిగా అభివద్ధికి నోచుకోకుండా వెనుకబడిన మహబూబ్ నగర్ జిల్లా వలసలకు దేశంలోనే పాలమూరు వలసల జిల్లాగా ముద్ర పడి ంది. ఆ తరుణంలో ఈ జిల్లా నుంచి ఎందుకు ఇతర జిల్లాలు, రాష్ట్రాలు, దేశాలు దాటి వలసలు పోతు న్నారు దానికి గల కారణాలను వెలికి తీయాలని వారి కుటుంబాలు రోజు పని చేస్తే కానీ కడుపు నింపు కోలేని కుటుంబాలు లెక్కకు మించి ఉన్నాయని, వా రు వలస వెళ్లడానికి గల ప్రధాన కారణాలను విశ్లే షించి దాన్ని ఒక సమగ్రమైన నివేదికతో పరిశోధన చేయాలని వలస జిల్లా అయిన పాలమూరు కూలీలపై పరిశోధన చేయాలనే బలమైన కోరికతో తల్లిదండ్రులు చేసే వలస కూలి పనిని వారి కష్టనష్టాలను ప్రపంచానికి తెలియజేయాలని పరిశోధనలో భాగంగా ఈ అంశాన్ని తీసుకొని మహబూబ్ నగర్ జిల్లా వలస కూలీలపై పరిశోధన చేయడానికి నిర్ణయించుకొని తన పరిశోధనలను కొనసా గించడానికి ప్రతిష్టాత్మకమైన ఉస్మానియా యూని వర్సిటీలోని అర్థశాస్త్ర విభాగంలో పని చేసిన ప్రొఫె సర్ టీఎల్ఎస్ స్వామి, మాజీ నిజాం కాలేజీ ప్రిన్సి పాల్‌గా, తెలంగాణ యూనివర్సిటీ తొలి రిజిస్టర్‌గా పనిచేసిన విశ్రాంత ప్రొఫెసర్ టి.ఎల్.ఎస్.స్వామి పర్యవేక్షణలో "ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వలస కూలీల ఆర్థిక, సామాజిక స్థితిగతుల అంశాలపై" పరిశోధన పత్రాన్ని సమర్పించారు. యూనివర్సిటీ అధికారుల పరిశీలన అనంతరం మండ్ల రవికి డాక్టరే ట్ ప్రకటిస్తూ పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ క్రమంలో వాల్మీకి బోయ కులానికి చెందిన మండ్ల రవికి 100 సంవత్సరాలు చరిత్రలో తొలి వాల్మీకి బోయ కులానికి చెందిన వ్యక్తికి ఉస్మానియా యూ నివర్సిటీ నుంచి అర్థశాస్త్రంలో డాక్టరేట్ పొందడం వాల్మీకి బోయ కులానికి చాలా గర్వకారణం అని తెలిపారు. రేమద్దుల గ్రామానికి చెందిన మండ్ల రవి ఒకవైపు చదువుతూ మరోవైపు "చదువుతూ పోరాడు -చదువుకై పోరాడు" అనే నినాదాన్ని పునికి పుచ్చుకొని స్కూల్ స్థాయి నుంచి యూనివర్సిటీ స్థాయి వరకు ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘంలో కీల కంగా ఉంటూ అనేక సామాజిక, విద్యార్థి ఉద్య మాలను నిర్వర్తించారు. ఉస్మానియా యూనివర్సిటీ ఎస్ఎఫ్ఐ అధ్యక్షునిగా సుదీర్ఘకాలం తన సేవలను అందించాడు. అనేక సామాజిక, రాజకీయ, ఆర్థిక అంశాలపై వివిధ వార్తాపత్రికలలో అనేక వ్యాసాలు రాస్తూ, దళిత, గిజన, బహుజన, మైనార్టీ సామాజిక ఉద్యమాలలో క్రియాశీలకంగా పాల్గొని ఎన్నో ఉద్య మాలను నిర్వహించి విజయవంతం చేశారు. ప్రత్యేక తెలంగాణ మలిదశ ఉద్యమంలో ఉస్మానియా యూని వర్సిటీలో క్రియాశీలకంగా పనిచేశారు. తెలంగాణ పట్టభద్రుల నిరుద్యోగ సంఘం వ్యవ స్థాపక అధ్యక్షులుగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తు న్నారు. తనకు డాక్టరేట్ రావడంతో ప్రొఫెసర్లు, మి త్రులు, సహచర ఉద్యమకారులు కుటుంబ సభ్యులు అభి నందనలు తెలియజేశారు. అదే విధంగా రేమద్దుల గ్రామం ప్రజలు, మిత్రులు, పెద్దలు అందరూ తమ గ్రామానికి ఎంతో గర్వకారణం అని సంతోషం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియ జేశారు. తన పరిశోధనకు సహకరించిన వారందరికీ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియ జేస్తున్నానని మండ్లరవి పేర్కొన్నారు. నాకు జన్మని చ్చిన నా తల్లిద ండ్రులకు, నా కుటుంబ సభ్యులకు ఈ పరిశోధన అంకితం చేస్తూ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్థికసాయం



కొత్తకోట : మతిస్థిమితం కోల్పోయి తప్పి పోయి కేరళ పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న మహిళను మానవతా దృక్పథంలో రప్పించేందుకు స్థానికులు పలువురు ఆర్థికసాయం చేశారు. కొత్తకోటకు చెందిన మహెరున్నిసా బేగం (48) ఇటీవల తప్పిపోయింది. ఈ విషయాన్ని స్థానిక ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకురాగా వారు ఆర్థికసాయం చేసినట్లు మహిళా కుటుంబ సభ్యులు తెలిపారు.మున్సిపల్ చైర్మన్ పొగాకు సుఖేషిని విశ్వేశ్వర్, రోష్ని ట్రస్ట్ అధ్యక్షుడు,న్యాయవాది అలీంలు రూ.4వేలు, కొత్త కోట మున్సిపల్ కౌన్సి లర్ రామ్మోహన్‌రెడ్డి, పాలెం మాజీ ఎంపీటీసీ సాయిదాభ రాజు ఒక్కొక్క రూ రూ.2వేలు, కొత్తకోట వైస్ ఎంపీపీ వడ్డే శ్రీనివాసులు, పాలెం సర్పంచ్ రామకృష్ణారెడ్డి రూ.వెయ్యి రూపాయల చొప్పున అందజేశారు. కేరళా పోలీస్ అధికారులతో మాట్లాడి మార్గం సుగమం చేసిన కొత్తకోట మున్సిపల్ చైర్మన్ పొగాకు సుఖేషినీ విశ్వేశ్వర్, రోష్ని ట్రస్ట్ అధ్యక్షుడు న్యాయవాది అలీలకి మెడికల్ ఖాజా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ ఖాజా మైనోద్దిన్, కో ఆప్షన్ సభ్యులు వసీంఖాన్, తాహెసీన్,వహీద్ అలీ,మాధవరెడ్డి, వినోద్, సాగర్ పాల్గొన్నారు.

శివస్వాములకు ఇరుముడి



ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలోని బాలబ్రహ్మేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం నిర్వహించిన శివస్వాములకు ఇరుముడి కార్యక్ర మానికి వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఇరుముడి సమర్పి ంచారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మున్సిపల్ చైర్పర్సన్ గాయత్రి రవికుమార్ ఇరుముడి సమర్పించి ,అన్నదానం చేశారు. దళిత మోర్చా బోరెల్లి రాము ఆధ్వర్యంలో నియోజకవర్గ నాయకుడు జలంధర్‌రెడ్డి అనుచరులు శివ స్వాములకు ఇరుముడి సమర్పించారు. మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్ రెడ్డి సమర్పించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికు మార్ యాదవ్, మురళి, రాము, గంగాధర్ గౌడ్, నాగేందర్ రెడ్డి, జిందే శ్రీనివాసులు,అశ్విని కుమార్, గాలి పంపు శ్రీను, అజపాగా లక్ష్మణ్, వెంక టేష్, తిరుపతయ్య ,కట్టెల మండి రాములు, విష్ణువర్ధన్ రెడ్డి, దేవరపల్లి కురుమన్న తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఆత్మకూరు : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరిం చాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామతంతంతంతంతంతపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీ .అరుణ్ కుమార్ కోరారు. ఆదివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ పీఆర్సీ అమలు, ప్రావిడెంట్ ఫండ్ , వేతనాలు, ఉద్యోగ భద్రత తదితర సమస్యలు పరిష్కరించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో 12,741 పైగా గ్రామ పంచాయతీలలో వాటిలో 40 వేలకు పైగా కార్మికుల పని చేస్తున్నారని పేర్కొన్నారు. వీరికి నెలకు రూ. 8500లు చెల్లిస్తున్నా..అవి కూడా సకాలంలోచెల్లించకుండా నెలల తరబడి పెండింగ్లో ఉంచడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పనిభారం తగ్గించాలని , వారానికి ఒక రోజు సెలవు ఇవ్వాలని , ఎక్స్ గ్రేసియా చెల్లించాలన్నారు. సహజ మరణానికి రూ. ఐదు లక్షలు ,ప్రమాద మర ణా నికి రూ.10 లక్షలు చెల్లిం చాలన్నారు. పంచాయతీ కార్మికుల సమ స్యలు పరిష్కరించాలని కోరుతూ మంత్రికి వినతి పత్రం అందజేసినట్లు తెలి పారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరుణ్ కుమార్ ,గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మధుసూదనాచారి, రాష్ట్ర నాయకులు కే రవి, వెంకట్ రాములు, ఏ అప్పారావు పాల్గొన్నారు.



నిధులు మంజూరు చేయాలి : ఎమ్మెల్యే



కొత్తకోట : దేవరకద్ర నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి కోరారు. ఆదివారం అసెంబ్లీ సమావేశాల్లో దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి నియోజక వర్గ సమస్యలపై గళం విప్పారు. నియోజక వర్గానికి 100 పడకల ఆసుపత్రి మంజూరు చేయా లని కోరారు. కొత్తకోటలో 50 పడకల, దేవరకద్రలో 50 పడకల ఆసుపత్రిలు ఏర్పాటు చేస్తామని ఇదివరకే హామీ ఇవ్వడంతో వా టిని వీలైనంత తొందరగా మంజూరు చేయాలని అసెంబ్లీ స్పీకర్ ద్వారా మంత్రి హరీష్ రావును ఎమ్మెల్యే కోరారు.అజిలాపూర్ లిఫ్ట్, పర్దీపూర్ లిఫ్ట్‌ల ఎస్టి మేషన్‌లు తొందరగా మంజూరు చేయాలని కోరారు. దేవరకద్ర నియోజ కవర్గంలో చెక్‌డ్యామ్‌ల నిర్మాణంతో ఆయకట్టు సాగు గణనీయంగా పెరిగిం దని, అవసరం ఉన్న చోట రెండో విడత చెక్ డ్యామ్‌లు మంజూరు చేయాలని సభదృష్టికి తీసు కువచ్చారు. దీంతో మంత్రిహరీష్‌రావు స్పంది స్తూ జాతీయ రహదారిపై ప్రమాదాలు జరిగుతు న్నాయని హైఅండ్ క్రిటికల్ కేర్ యూనిట్‌ని మంజూ రు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకు న్నద ని పనులు త్వరగా ప్రారంభించనున్నట్లు హామీ ఇ చ్చారు. చెక్ డ్యాంలు, లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం విష యాలు సంబంధిత ఇరిగేషన్,ఫైనాన్స్ అధి కారులకు ఆదేశాలు ఇచ్చి త్వరితగతిన చేపట్టనున్నట్లు తెలి పారు. కొత్తకోట మండల కేంద్రంలోని బస్‌స్టాప్‌ను ఎమ్మెల్యే నిధులు కేటాయించి అభివృద్ధి చేసినట్లు తెలిపారు. అడ్డాకుల, దేవరకద్ర మండల కేంద్రాల లోని బస్ స్టాప్ ల అభివృద్ధికి నిధులు కేటా యించాలని మంత్రిని కోరారు. దేవరకద్ర బస్ స్టాప్‌లో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి అను కూలంగా ఉందని, సొంత డబ్బులతో స్థానికులు కాం ప్లెక్స్ నిర్మాణానికి సిద్ధంగా ఉన్నారని, ఇందుకు సంబంధించి ప్రణాళిక రూపొందించిఇస్తే నిర్మించు కుంటారని పేర్కొన్నారు. ఈ విషయంపై పరిశీలన చేయాలని ఎమ్మెల్యే మంత్రి పు వ్వాడా అజయ్ కుమార్‌ను కోరారు. ఇందుకు ఆయన స్పందిస్తూ కొత్తకోట బస్‌స్టాప్‌ను రెన్నోవేట్ చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ దేవరకద్ర, అడ్డాకుల బస్‌స్టాప్‌ల అభివృద్ధి విషయం ప్రభుత్వం పరిశీలన చేస్తుందని తెలిపారు.



వివాహ వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు

ఆత్మకూరు : ఆత్మకూర్ , అమరచింత పట్టణాలతో పాటు పరిసర గ్రామాల్లో శుక్రవారం జరిగిన వివాహ వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. పట్టణంలోని సంజీవనగర్ కాలనీలో సాయి, రఘు, జీ. రాజేష్ కుమార్‌ల వివాహంలో, అమరచింత మండలం కొంకన్ వాని పల్లెకు చెందిన అనంతమ్మ కుమారుడి వివాహం, అమరచింత రాజన్న కుమారుడు వివాహం,ఆత్మకూరు మండలం పిన్నిచర్ల (అబ్దుల్లా) యూసుఫ్ కుమార్తెల వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. వివాహ వేడుకల్లో కాంగ్రెస్ అధికార ప్రతినిధి కే నాగరాజు గౌడు, వాకిటి శ్రీహరి, పోలీస్ చంద్ర శేఖర్, విష్ణువర్ధన్ రెడ్డి ,మొగిలి గంగాధర్ గౌడ్ ,తులసిరామ్, వడ్డేమన్యం , మొబైల్ కాజా, రఘు ,వెంకటన్న ,బుచ్చన్నలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

గట్టు : తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ ఆలూరు ఆంజనేయులు గౌడ్ సోదరుడు నరసన్న గౌడ్ అనారోగ్యంతో హైదరాబాదులో నిమ్స్ ఆస్పత్రి లో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా పరిషత్ చైర్మన్ దళిత తిరుపతయ్య ఆలూరు గ్రామంలోని ఆయన స్వగృహం వద్ద భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే గట్టు మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు బాసు హనుమంతు నాయుడు నివాళులర్పించారు. అలాగే బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు డా.వీఎం అజయ్ అక్కడికి చేరుకొని భౌతిక కాయా నికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరా మర్శించారు. జెడ్పీ చైర్మర్ వెంబడి టీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య, బీఆర్ఎస్‌నాయకులు వీరేష్, ఆంజనేయులు, గణేష్, వెంకటేష్, పాల్గొన్నారు.



నవతెలంగాణ
నాగర్‌కర్నూలు
3
సోమవారం 13 ఫిబ్రవరి 2023

విద్యుత్ కోతలపై ధర్నా



నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

ప్రభుత్వం 24 గంటల ఉచిత కరెంటు ఇస్తున్నట్లు ప్రచారం చేసుకుంటున్నా, క్షేత్రస్థాయిలో అదిఅమలుకు నోచుకోవడంలేదని అమ్రాబాద్ ఎంపీపీ అవుట శ్రీనివాసులు ఆరోపించారు. ఆదివారం మండలంలో విద్యుత్ కోతలపై కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్థానిక సబ్ స్టేషన్ ఎదురుగా మన్ననూర్ - మద్దిమడుగు రోడ్డుపై బైఠాయించి ధర్నా నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం రైతులకు24గంటల కరెంట్ ఇస్తున్నా మని గొప్పలు చెప్పుకుంటుందని, కానీ వాస్తవానికి కేవలం 6గంటలు మాత్రమే ఇస్తున్నారని వాపోయారు. కోతలు లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను అందించాలని ప్రభుత్వాని డిమాండ్ చేశారు. విద్యుత్ కోతలు ఇలాగే కొనసాగితే సబ్ స్టేషన్‌లవద్ద రైతులతోపాటు కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొండలు బుచ్చయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ అధ్యక్షుడు హరినారాయణగౌడ్, రహీమ్, వెంకట్ రమణ, ఉప సర్పంచ్ రఘురాం, రాజగోపాల్, మల్లికార్జున్, రేన య్యా సంతోష్, అంబనారాయణ, నవీన్, ఖైరత్,మహేష్, సంతోష్, లడ్డు యాదవ్, శివ, వెంకటేష్, చెన్నకేశవులు, శ్రీశైలం పాల్గొన్నారు.

వార్డులలో సీసీరోడ్ల నిర్మాణం

నవతెలంగాణ- ధరూర్

మండల కేంద్రంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి సహకారాలతో ఉపాధిహామీ పథకం నిధులనుంచి రూ.2.50 కోట్ల వ్యయంతో వార్డులలో సీసీరోడ్ల నిర్మాణం కొత్తరూపును సంతరించుకుంది. మాజీ సర్పంచ్, టీఆర్ఎస్ నాయకుడు కాంట్రాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో సీసీరోడ్ల నిర్మాణం పనులు చురుగ్గా సాగుతున్నాయి. గ్రామంలోని హరిజనవాడ, చాకలివీధి, ముస్లింవాడ, మాలవీధి, బోయవీధి, కుర్వవీధి, తెలుగువీధి రైతువేదిక వద్ద సీసీరోడ్డు పనులు నాణ్యవంతగా నిర్మిస్తున్నట్లు కాంట్రాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఇంకా గ్రామంలో మిగిలిపోయిన వీధులలో సీసీరోడ్ల నిర్మాణానికి త్వరలో నిధులు మంజూరవుతాయని ఆయన తెలిపారు. ఇందుకు ఎమ్మెల్యే బండ్లకృష్ణమోహన్‌రెడ్డికి గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

పశువుల సంతలో రైతులకు అన్నదానం



నవతెలంగాణ- కల్వకుర్తి

లయన్స్ క్లబ్ ఆఫ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని పశువుల సంతలో రైతులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ జూలూరు రమేష్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్యక్రమాలు చేయడం ఎంతో అభినందనీయమని రైతులకు అన్నదానం చేయడం వలన ఎంతో ఉపయోగం ఉంటుందని అన్నారు. 420 మంది రైతులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు రమేష్, ప్రధాన కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్, వెంకటేష్, కిషన్, శ్రీనివాస్, గందె శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

శివ స్వాములకు అన్నదానం



నవతెలంగాణ- ధరూర్

మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి దేవాలయం వద్ద శివస్వాములకు రమ్యఇండస్ట్రియల్ అధినేత బండ్లశ్రీదేవి, రాజశేఖర్ రెడ్డి అధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో సమీప గ్రామాల శివస్వాములు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి

- కాంగ్రెస్ బీసీ, ఎస్సీ ఎస్టీ మైనార్టీ తమిళనాడు ఇన్‌చార్జి డాక్టర్ కేతురి వెంకటేష్



నవ తెలంగాణ-పెద్దకొత్తపల్లి

కొన్ని రోజుల క్రితం చిన్న కొత్తపల్లి గ్రామానికి చెందిన తిప్పరాజు చంద్రమౌళి ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో దగ్ధమై కుటుంబం వీధిన పడిందని, ఇంతవరకు విద్యుత్అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించకపోవడం సిగ్గుచేటని డాక్టర్ కేతూరి వెంకటేష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని చిన్నకొత్తపల్లికి వెళ్లి బాధిత కుటుం బాన్ని పరామర్శించి రూ. 5 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబానికి రూ. 5 లక్షలు ఎక్స్‌గ్రేషియా, డబల్‌బెడ్రూం ఇల్లు, ఆర్థిక సాయం, తక్షణం అందించాలని డిమాండ్ చేశారు. ఆయనతోపాటు మండల కాంగ్రెస్ నాయకులు శివస్వామి, సీనియర్ నాయకులు జంగయ్య ఆచారి, సద్దాం హుస్సేన్, రజక సంఘం జిల్లా పెద్దూరు శాలిస్వర్, ఉపాధ్యక్షుడు ఇంద్రకంటి బాలస్వామి, జిల్లా కో -ఆప్షన్ నెంబరు పాపిరెడ్డి, టి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నూతన ప్రెస్‌క్లబ్ కమిటీని సన్మానించిన సర్పంచ్..

నవ తెలంగాణ- వెల్దండ

సమాజ సేవలో జర్నలిస్టులు ముందుండాలని మర్రిగుంత తండా సర్పంచ్ శ్రీను నాయక్ అన్నారు. ఆదివారం మండలంలో నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నాగరాజు గౌడ్ కార్యవర్గాన్ని సర్పంచ్ సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సమాజ అభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ ప్రజా సమస్యలు వెలికితీయడంలో జర్నలిస్టుల పాత్రకీలక మన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు రాజయ్య, నుకం శ్రీనివాసులు, రామకృష్ణ, రవీందర్ యాదవ్, బొమ్మి శెట్టి శ్రీనివాసులు, గంగాధరి మల్లేష్, మంగలి శెట్టి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థినికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ- కోడేరు

మండల కేంద్రానికి చెందిన 2000 సంవత్సరం పదోతరగతి బ్యాచ్‌కి చెందిన పూర్వవిద్యార్థులు ఆదివారం క్లాస్మెట్ అయిన కోడేరు గ్రామానికి చెందిన షమీమాబీగం భర్త గతంలో అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. ఆర్థిక ఇబ్బందులు ఉండడంతో పూర్వవిద్యార్థులందరూ కలిసి ఆ కుటుంబాన్ని పరామర్శించి రూ. 86, 890 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కుందేల వెంకటస్వామి, బుద్ధారం ఈశ్వర్, చెన్నపురావుపల్లి విజయ్,ఎండీ కాదిర్, టీచర్ కృష్ణ, టైలర్ స్వామి, నాగేష్ సాక్షి విలేఖరి, కె మహేశ్వరి, ఆదిదానయ్య తదితరులు పాల్గొన్నారు.

అంబరాన్నంటిన కల్యాణ మహోత్సవం

- ఎమ్మెల్యే మర్రి ఆధ్వర్యంలో ఒక్కటైన 220 జంటలు
- ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపీలు కేశవరావు, నామా నాగేశ్వరరావు, ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు







నవతెలంగాణ- కందనూలు

కందనూలులో ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో సామూహిక వివాహ వేడుకలు అంగరంగవై భవంగా జరిగాయి. జిల్లా కేంద్రంలోని జెడ్పీహైస్కూల్ మైదానంలో ఏర్పాటుచేసిన భారీ వేదికలో 220 జంటలు ఒక్కటైయ్యాయి. ఇప్పటికే నాలుగు విడతల్లో పెళ్లిళ్ల జరగగా ఐదోసారీ అట్టహాసంగా జరగడం విశేషం. ఆయా సాంప్రదాయ పద్ధతిలో పెళ్లిళ్ల నిర్వహించారు. ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి, సతీమణి జమునరాణి ముందుండి పెళ్లి పెద్దలుగా వ్యవహరించారు. సినిమా సెట్టింగ్ తలపించేలా భారీగా వేసిన మం డపాల్లో సుమూ హూర్తాన జంటలు ఒక్కటి అయ్యాయి. ఈ వేడుకలకు ఎంపీలు కేశవరావు, నామా నాగేశ్వరరావు, ప్రభుత్వ విప్‌గువ్వల బాలరాజు ముఖ్య అతిథులు గా హాజరై నూ తన జంటలను ఆశీర్వదించారు. నియోజకవర్గం నలుమూలల నుంచి వేలాదిమంది ప్రజలు పెళ్లని తిలకించేందుకు తరలివచ్చారు. ప్రజలందరికీ విందుభోజనాలు అందించారు. పెళ్లి చేసుకున్న జంటలకు ఇప్పటికే పట్టువస్త్రాలు, బంగారు తాళి, మెట్టెలు అందించారు. పెళ్లి అనంతరం జంటలకు బీరువా, మంచం, బెడ్, దిండ్లు, ట్రా వెలింగ్ బ్యాగ్, ఫ్యాన్, మిక్సీ, కుక్కర్, ఇతర వంట సామాగ్రి అందజేశారు. సా యంత్రం నూతన జంటలను భారీ ఊరేగింపు మధ్యన స్వగ్రామాలకు దగ్గరుండి పంపించారు. ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ.. రాజకీయా లతో సం బంధం లేకుండా పేదలసేవకోసం తండ్రి జంగారెడ్డి పేరుతో ఎంజెఆర్ ట్రస్ట్ స్థాపించామన్నారు. గతంలో ఈ ప్రాంతం వలసలకు నిలయం నీళ్ల, కరెంటు లేక ముంబై వలసలు వెళ్తుండేవాళ్ల, ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఈ పేదలు పడుతున్న ఇబ్బందు లు చూశానని అన్నారు. తన ఇం ట్లోనూ ఈ పేద రికం అనుభవించిన వాడినే ఇప్పటికే 485జంటలకు సామూహిక వివాహాలు జరిపించా నని అన్నారు. జంటకు సుమారు రూ.2లక్షల విలు వైన సామాగ్రి అందిస్తున్నామన్నారు. రూ. 9కో ట్లతో కార్పొరేట్ స్థాయిలో స్కూళ్లు నిర్మిస్తున్నామన్నారు. తిమ్మాజిపే టలో ప్రారంభించాం. సిర్సవాడ, తాడూరు లోనూ నిర్మిస్తున్నామన్నారు. పేదరిక నిర్మూలనకోసం పని చేస్తానని, సీఎం కేసీఆర్‌తో మాట్లాడి మెడికల్ కళాశాల ఏర్పాటు చేయించామన్నారు. మొదటిసారి 15వేల ఓట్ల మెజారిటీతో, రెండోసారి 50వేల ఓట్ల మెజారిటీతో గెలిపించిన ప్రజలకు రుణం తీర్చుకోలేనిది అన్నారు. ఎన్ని చేసి నా రాజకీయాలతో సంబంధం లేకుండా సామూహిక వివాహాలు కొనసాగిస్తా మన్నారు. మా పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజల సహకారంతో ఇంతఘ నం గా రాజకీయ, సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని అన్నారు. అనంతరం కే.కేశవరావు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే మర్రి తన సొంత ఇంటి మాదిరి వైభవంగా పెళ్లిళ్ల చేయడం అద్భుతమన్నారు. మనకు ఉన్నదాంట్లో సమాజానికి ఇచ్చే వారే నిజమైన సేవకులు. మూడు కోట్లతో ఒక్కో స్కూల్ చొప్పున మూడు స్కూళు నిర్మాణం, పేద విద్యార్థులకు ఫీజులకు సాయం చేస్తుండటం గొప్ప మనస్సును తెలియజేస్తుందన్నారు. నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే మర్రి సేవలు ప్రశంసనీయమని, పెళ్లిళ్లను చూ డటం చాలా సంతోషంగా ఉందన్నారు. మర్రికి దేవుడు, తల్లిదండ్రులు, ప్రజల ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. గువ్వల బాలరాజు మాట్లాడుతూ.. 220మంది జంటలకు పెళ్లిళ్ల చేయడం ఎమ్మెల్యే మర్రి మంచి మనస్సుకు నిదర్శనమన్నారు. నూతన జంటలకు అభినందనలు తెలియజేశారు. పదవీ ఇచ్చిన ప్రజలకు మర్రి తిరిగి పెళ్లిళ్ల రూపంలో సేవ చేస్తుండం స్ఫూర్తిదాయకమన్నారు. సుభాష్‌రెడ్డి మాట్లాడుతూ.. ఈ మహోత్సవం తిరుమల బ్రహ్మోత్సవాలను తలపిస్తుందన్నారు. జిల్లా ప్రజలు మర్రిలాంటి ఎమ్మెల్యే ను కలిగి ఉండటం అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, టీఆర్ఎస్ నాయకులు, వధూవరుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేట రూరల్: ఆదివారం జిల్లా కేంద్రంలో ఎంజెఆర్ ట్రస్ట్ అధ్వర్యంలో జరిగిన సామూహిక వివాహాల్లో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

ఘనంగా బాలాజీ సింగ్ జన్మదిన వేడుకలు





నవతెలంగాణ- కల్వకుర్తి టౌన్

నాగర్ కర్నూల్ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్‌నాగూర్ బాలాజీ సింగ్ జన్మదిన వేడుకలు ఆదివారం కల్వకుర్తి పట్టణంలోని హరిహర టౌన్షిప్‌లో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు అనంతరం కేక్ కట్ చేసి బాలాజీకి తినిపించారు. ఆయనతోపాటు పలువురు ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు బాలాజీ సింగ్ జన్మదిన వేడుకలలో పాల్గొన్నారు.

వెల్దండ: బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజి సింగ్ జన్మదిన వేడుకలను ఆదివారం టీఆర్ఎస్ నేతలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలాజీ అన్న సైన్యం , కొట్ర గ్రామ సేవా సమితి అధ్యక్షులు పొనుగోటి రవీందర్ రావు ఆధ్వర్యంలో సేవ సమితి సభ్యులు కొట్రలో బైకులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం కొట్ర గేటు సమీపంలో కార్యకర్తలు అభిమానుల మధ్యన కేక్ కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శాంతి గోపాల్ నాయక్, ఆయా గ్రామాల సర్పంచులు రేవతి రాజశేఖర్, పెద్ది రామకృష్ణ, బుజ్జి లక్ష్మణ్ నాయక్, పత్యా నాయక్, కాలే లక్ష్మీ వెంకటేష్, జియగుడా యాదవ సంఘం అధ్యక్షులు జక్కుల చిన్న జంగయ్య యాదవ్, రామస్వామి, స్కైలాబ్, ప్రశాంత్, నిశాంత్, హరిచంద్ర ప్రసాద్, వెంకటయ్య, బాలరాజు,మల్లేష్, అర్జున్, జంగయ్య కృష్ణ ముదిరాజ్, పాల్గొన్నారు.

రోస్టర్ ఆధారంగా ఉపాధ్యాయుల ప్రమోషన్లు ఇవ్వాలి

- డాక్టర్ విజయ్ కుమార్



నవతెలంగాణ -కందనూలు

ఉపాధ్యాయుల ప్రమోషన్లు గతంలో ఇచ్చినట్లుగా రోస్టర్ కం మెరిట్ ఆధారంగా ఇవ్వాలని మహబూబ్నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ శివార్చక విజయ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ప్రచారంలో భాగంగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ.. మెరిట్ ఆధారంగా ప్రమోషన్ లిస్టు తయారు చేయడంతో గతంలో రిజర్వేషన్లలో ఎంపికైన బీసీ అభ్యర్థులకు అన్యాయం జరుగుతుందని, గతంలో మెరిట్ కం రోస్టర్ ఆధారంగానే ప్రమోషన్లు ఇచ్చారని గుర్తుచేశారు. ప్రభుత్వం గతంలో ప్రకటించిన పదివేల ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల ప్రమోషన్లను ఈ ప్రమోషన్లలో చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న గ్రేడ్2 పండిట్ పోస్టులను గ్రేడ్1 పోస్టులుగా అప్గ్రేడ్ చేసి ఈ ప్రమోషన్‌లోనే పండిట్ల, పీఈటీ ప్రమోషన్ల చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్యా వ్యవస్థలో ఒక మార్పును ప్రవేశపెట్టడానికై ఉపాధ్యాయులందరూ ఒక్క అవకాశాన్ని బహుజన ఉపాధ్యాయుల ఉమ్మడి అభ్యర్థి అయిన డాక్టర్ శివార్చకం విజయ్‌కుమార్‌ను బలపరచాలని బహు జన ఉపాధ్యాయుల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు కె.కృష్ణుడు ఉపాధ్యాయలను కోరారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ పి. మల్లికార్జున్, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు భాస్కర్, సి.వెంకటయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

మాదిగల ఐక్యవేదిక గ్రామ కమిటీ ఎన్నిక

నవ తెలంగాణ- వెల్దండ

మాదిగల ఐక్యవేదిక మండల పర్యవేక్షకులు మీసాల అంజయ్య, కొ య్యల పుల్లయ్య, గుద్దటి కిష్టాల్, అంజయ్య కొమ్ము అంజయ్య, అశోక్ ఆధ్వ ర్యంలో మండలంలోని లింగారెడ్డిపల్లి మాదిగల ఐక్య వేదిక గ్రామ కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్ష, ఉపాధ్యక్షులు కొప్పు ప్రదీప్, భాస్కర్, పెద్ద లింగమయ్య, ప్రధాన కార్యదర్శి వట్టేపు లక్ష్మయ్య, కార్యదర్శి లింగమయ్య, సంయుక్త కార్యదర్శి నందయ్య అల్లాజీ, కో-శాధికారి వెంక టేష్, గౌరవాధ్యక్షుడు జోగు దేవయ్య, సలహాదారులుగా సోమయ్య, రామ స్వామి, నందయ్య, బాబు, లక్ష్మయ్య శ్రీను, దానయ్య, సీమోనులను ఎన్నుకు న్నారు. ఈ కార్యక్రమంలో మాదిగల ఐక్య వేదిక నాయకులు పాల్గొన్నారు.



ఏఐసీసీ కోఆర్డినేటర్ డాక్టర్ కీతూరి వెంకటేశుకు సన్మానం



నవ తెలంగాణ- పెద్దకొత్తపల్లి

కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో తలపెట్టిన జోడోయాత్రలో కాశ్మీర్ నుంచి కుమారి వరకు రాహుల్ గాంధీ వెంట బయలుదేరి పాదయాత్ర పూర్తయ్యేంతవరకు ఆయన వెంటే ఉండి ప్రజల మనోభావాలను తెలుసుకొని, పాదయాత్ర పూర్తి చేసుకొని మొదటిసారిగా పెద్దకొత్తపల్లి మండలానికి వచ్చిన ఏఐసీసీ కో-ఆర్డినేటర్ డాక్టర్ వెంకటేశ్‌ను మండల కాంగ్రెస్ నాయకులు, రజక వృత్తిదారుల సంఘం నాయకులు చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద పూలమాలవేసి శాలువాతో సన్మానించారు. అంతకుముందు డాక్టర్ వెంకటేష్ వీరనారి ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు జంగయ్య ఆచారి, మండల పార్టీ నాయకులుశివస్వామి, టి నాగరాజు, సద్దాంహుస్సేన్, జిల్లా రజక వృత్తిదారుల సంఘం అధ్యక్షుడు పెద్దూరి శాలిస్వర్, ఉపాధ్యక్షుడు ఇంద్రగం టి బాలస్వామి, జిల్లా కో-ఆప్షన్ నెంబర్ పాపిరెడ్డి పాల్గొన్నారు.

వివాహా వేడుకల్లో పాల్గొన్న గొంగళ్ల రంజిత్ కుమార్



నవతెలంగాణ- ధరూర్

గద్వాల్ నియోజకవర్గంలోని పార్శర్ల, చిన్నచింతరేవుల, పెద్ద చింతరేవుల, ఇర్కిచెడు,నందిన్నే, జమ్మిచేడు, అమరవాయి, చింతలకుంట గ్రామాల్లో పట్టణంలోని ఎస్వీ ఈవెంట్‌హాల్, బృందావన్‌గార్డెన్స్‌హాల్‌లో ఆదివారం జరిగిన పలు వివాహాలకు గొంగళ్ల రంజిత్‌కుమార్ హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే లిమంగంపేట, మద్దెలబండ, మేకల సోంపల్లి గ్రామాల్లో నూతన గృహప్రవేశానికి హాజరైయ్యారు. కార్యక్రమంలో కన్వీనర్ బుచ్చిబాబు, నాయకులు విష్ణు,ప్రేమ్ రాజ్, గుండన్న,రంగస్వామి,గోపాల్,అంజి, దొడ్డన్న, భూపతి, ఆశన్న సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమను మూసివేయాలని ధర్నా



నవతెలంగాణ -బాలానగర్.

వాయు కాలుష్యం వెదజల్లుతున్న మహావీర్ పరిశ్రమను మూసివేయాలని గత రెండు నెలల నుంచి రైతులు, గ్రామస్తులు పరిశ్రమ ఎదుట ధర్నా నిర్వహిస్తున్నప్పటికీ యజమాన్యం పట్టించుకోకపోవడంతో ఆదివారం మండల ప్రజా ప్రతినిధులు గేటు ఎదుట ధర్నా నిర్వహించారు. మహబూబ్నగర్ జిల్లా గుండేడు గ్రామంలోని మహావీర్ ఎనర్జీ పరిశ్రమను మూసివేయాలని గత రెండు నెలల నుంచి రైతులు, గ్రామస్తులు తాహసీల్దార్ కార్యాలయం ఎదుట, పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించినప్పటికీ ఫలితం దక్కపోవటంతో ఆదివారం ప్రజా ప్రతినిధులు ధర్నా నిర్వహించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పరిశ్రమను మూసివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు వెంకటాచారి , టీఆర్ఎస్ మండల అధ్యక్షులు పి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి , సర్పంచ్ నరసింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రెండు ఆటోలు ఢీకొని.. మహిళ మృతి

- పదిమందికి తీవ్రగాయాలు
- క్షతగాత్రులను నాగర్‌కర్నూల్ ఏరియా ఆసుపత్రికి తరలింపు

నవతెలంగాణ - పెద్దకొత్తపల్లి

ఎదురెదురుగా వస్తున్న రెండు ఆటోలు ఢీకొని ఓ మహిళ మృతి చెందగా పదిమందికి తీవ్రగాయాలైన సంఘటన మండల పరిధిలోని స్మశాన వాటిక దగ్గర ఆదివారం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.. లింగాల మండలం ఆవుసలికుంట గ్రామానికి చెందిన లింగమ్మ, మల్లమ్మ వెంకటమ్మ, శారద, రాజు, తిరుపతయ్య ,బాలమ్మ ,లక్ష్మమ్మ , డ్రైవర్ రామస్వామి ఇతరులు వివాహ బట్టల కోసం పెద్దకొత్తపల్లి మండల కేంద్రానికి వచ్చి కొనుగోలు చేసి తిరిగి వెళుతుండగా.. నాయన పల్లి మైసమ్మ దగ్గరికి వెళ్లి మైసమ్మ దర్శనం చేసుకుని పెద్దకొత్తపల్లి మండలానికి చెందిన ఆటో తిరిగి వస్తూ ఎదురుగా వస్తున్న ఆటోను ఢీకొంది.దీంతో అవసలి చెందిన చిట్టెమ్మ (36) అక్కడికక్కడే మృతి చెందగా పది మందికి గాయాలైనట్లు బాధిత కుటుంబసభ్యులు తెలిపారు. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.



ఈ నెల 15న సేవాలాల్ జయంతి

నవ తెలంగాణ -రాజాపూర్

మండలంలోని కొర్రతండా గ్రామ పంచాయతీలోని బదిలి తండాలో గౌటన్ పొలంలో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని ఈ నెల 15న నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

ఈ సందర్భంగా లెవెలింగ్ పనులు చేపట్టారు. సంత్ సెవాలాల్ జయంతిని కొర్ర తండా గ్రామపంచాయతీ తరఫున బదిలి తండా, కొర్ర తండా గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించుకోనున్నట్లు తెలిపారు.

ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్టాపన

నవతెలంగాణ-కోడేరు

మండల పరిధిలోని జనంపల్లి శివారులో గల మంత్రాలమ్మ ఆలయం దగ్గర ఆదివారం ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా డీఎల్ఆర్ ట్రస్టు నిర్వాహకులు దురెడ్డి రఘువర్ధన్ రెడ్డి పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు డీఎల్ఆర్ ట్రస్ట్ ఆధ్వ ర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సూర్య రాజ శేఖర్ గౌడ్, కోడేరు గ్రామ అధ్యక్షుడు శ్రీశైలం, యాప చెట్టులాలు, అంజన్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

